ప్రజాశక్తి

శనివారం 22 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - నరసరావుపేట

జోజప్ప (ఫైల్)

పదో తరగతి జావాబు పత్రాల మూల్యాంకనం విధుల్లో ఉండగా ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందిన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో శుక్రవారం చోటుచేసుకుంది. గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండల కేంద్రానికి చెందిన పి.జోజప్ప (50) ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. గతంలో పల్నాడు జిల్లా శావల్యాపురం, ముప్పాళ్ల మండలాల్లో పని చేసిన జోజప్ప ప్రస్తుతం రొంపిచర్ల మండలం వీరవట్నం ఎస్సీ కాలనీలోని ఎంపిపి పాఠశాలలో పని చేస్తున్నారు. 19వ తేదీ నుండి పదో తరగతి పరీక్షల

▶ 2లో

స్థిరంగా మిర్చి ధరలు

సాధారణ రకాలు కనిష్ట ధర రూ. 9 వేలు - 25 శాతం తెల్లకాయలు రాక

మిర్చి టిక్కీలను పరిశీలిస్తున్న యార్డు చైర్మన్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు మిర్చి యార్డులో ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. యార్డుకు శు క్రవారం 95,543 టిక్కీలు వచ్చాయి. వీటిల్లో సాధారణ రకాలు 23,486, స్పెషల్ వెరైటీలు 49,499, తెల్లకాయలు 22,558 టిక్కీలు ఉన్నాయి. మొత్తం సరుకులో 25 శాతం వరకు తెల్లకాయలున్నాయి. 15 రోజులుగా ధరలు తగ్గగా రంజాన్ తరువాత పెరుగుతాయని చెబుతున్నారు. సాధారణ రకాలు కనిష్ట ధర క్వింటాలు రూ. 9 వేలు, గరిష్ట ధర రూ. 24 వేలు ఉంది. మోడల్ సగటు ధర రూ.20,500 మాత్రమే ఉంది. మేలురకాలైన తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాలు కనిష్టంగా రూ.9000, గరిష్టంగా రూ.25 వేల వరకు ఉన్నాయి. మోడల్ సగటు ధర రూ.21 వేలు పలికింది. తెల్లకాయలు కనిష్ట ధర రూ.5 వేలు, గరిష్ట ధర రూ.12,500 వచ్చింది.

మొత్తంగా ఎక్కువ సరుకు కనిష్ట ధరలకే కొనుగోలు చేస్తున్నారు. నాణ్యత లేదనే కారణంతో ధరలు

▶ 2లో

పల్నాడు జిల్లాలో కరోనా కేసుల్లేవు : డిఎంహెచ్‌ఒ

2వ పేజీ

డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలి

- 1998 డీఎస్సీ అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలి
- ఉపాధ్యాయ బదిలీలు వెంటనే చేపట్టాలి
- స్పాట్ వ్యాల్యుయేషన్ అంశంలో ఉపాధ్యాయులపై ఒత్తిడి తగదు : ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదని, వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావు డిమాండ్ చేశారు. శుక్రవారం వినుకొండకు వచ్చిన ఆయన స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. డీఎస్సీ కోసం అభ్యర్థులు ఏళ్లతరబడి నిరీక్షిస్తున్నారని చెప్పారు. నోటిఫికేషన్ అంశంపై ఇటీవల శాసనమండలిలో చర్చిస్తే 717 ఉపాధ్యాయ పోస్టులే ఖాళీగా ఉన్నట్లు విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించగా తాము తీవ్రంగా ఖండించామన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ముందుకు వచ్చిన ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ

▶ 2లో

అభివాదం చేస్తూ చంద్రబాబు ప్రయాణం

ప్రజాశక్తి - మాచర్ల

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రకాశం జిల్లా నుండి మాచర్ల మీదుగా హైదరాబాద్ వెళుతున్నారని తెలిసి శుక్రవారం రాత్రి స్థానిక రింగురోడ్డు సెంటర్‌కు టిడిపి శ్రేణులు భారీగా చేరుకున్నారు. 11 గంటలకు ఆ మార్గంలో వచ్చిన చంద్రబాబు వాహనంలో నుండి కార్యకర్తలకు అభి వాదం చేస్తూ వెళ్లిపోయారు. చంద్రబాబు మాచర్ల మీదుగా వెళ్లనున్నట్లు రాత్రి 9.30 తెలియగానే అరగంటలో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున రింగ్‌రోడ్డుకు వచ్చారు. చంద్రబాబు కోసం గంటపాటు నిరీక్షించారు. సెంటర్‌లో చంద్రబాబు కొద్దిసేపు ఆగి మాట్లాడతారని అందరూ భావించారు. చంద్రబాబు వచ్చిన సందర్భంలో భారీగా నినాదాలు చేశారు. అయితే ఆయన మాట్లాకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షునిపై యువతి ఫిర్యాదు

అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద కేసు - పరారీలో నిందితుడు

2వ పేజీ

24న విజయవాడలో జైభారత్ సభ

విజయవంతం చేయాలని కాంగ్రెస్ పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విజయవాడలో ఈనెల 24న జరిగే జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. శుక్రవారం గుంటూరు కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. మస్తాన్ వలి మాట్లాడుతూ అవినీతిఅక్రమాలపై విమర్శించినందుకు మోడీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయించారని అన్నారు. దేశం లో నియంత పాలన నడుస్తోందని విమర్శించారు. అధ్యక్షులు షేక్ ఉస్మాన్ మాట్లాడుతూ ఈ సభకు జిల్లా నుంచి,నగరం నుండి వందలాదిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఉడా మాజీ ఛైర్మన్ వణుకకూరి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం పాల్ విజయ్ కుమార్, నగర ఉపాధ్యక్షులు చేన్నంశెట్టి సాంబశివరావు, లీగల్ సెల్ ఛైర్మన్ సుధీర్ బాబు, యన్ యస్ యుఐ అధ్యక్షులు షేక్ కరీమ్, పశ్చిమ నియో జకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెహబూబ్, ప్రధాన కార్యదర్శి మల్లేల మేషే,గోళ్ళ విజయ్, వాల్మీకి శ్రీనివాస్, దేవరపు శ్రీనివాస్, ప్రసన్న కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రమేష్ ఆస్పత్రి ఎదుట నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు రమేష్ ఆస్పత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం తో పుట్టిన శిశువు మతి చెందిందని తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన చేశారు. కొండవీడుకు చెందిన వెంకటేశ్వరరావు భార్య శిల్ప ఈ నెల 18 తేదీన డెలివరీ నిమిత్తం గుంటూరు రమేష్ హాస్పిటల్ జాయిన్ అయ్యారు. 19 వతేదీన ఆప రేషన్ చేస్తా మని శుక్రవారం చేశారు. శిల్పకు ఆపరేషన్ చేసి శిశువును బయటకు తీయగా శిశువు మృతి చెంది ఉండటంతో ఇందుకు వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బాధితులు ఆరోపించారు. ఈమేరకు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఐదు గంటల వరకు నిరసన వ్యక్తం చేస్తూ ఆస్పత్రి ప్రాంగణం వద్ద ధర్నా చేశారు.

డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

పోస్టులు డీఎస్సీ ద్వారా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 1998 డీఎస్సీ సుదీర్ఘ పోరాటమని, దీనిపై ప్రభుత్వం ఎట్టకేలకు ఉద్యోగాలు ఇస్తామని అంగీకరించినా 6800 మంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి 4052 పోస్టులే ఇస్తామనడం, దానిలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసిన వారి అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయ బదిలీల అంశంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందని, కుంటిసాకులు పక్కనపెట్టి వెంటనే ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జీవోను రద్దుచేసి 'బదిలీల కోడ్' అమలు చేసి వేసవిలో బదిలీల ప్రక్రియ విడుదల చేయాలని కోరారు. పదో తరగతి మూల్యాకనం విషయంలో ఉపాధ్యాయులపై ఒత్తిడి వీడాలన్నారు. బాపట్ల జిల్లాలో ఒక ఉపాధ్యాయుడు, పల్నాడు జిల్లా నరసరావుపేటలో మరో ఉపాధ్యాయుడు స్పాట్ వాల్యువేషన్ విధుల్లో మృతి చెందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రోజుకు 30 పేపర్లు దిద్దాల్సిన వారు 60 పేపర్లు దిద్దడం అంటే కష్టమని, పైగా కేంద్రాల్లో సరైన సదుపాయాలు లేవని అన్నారు. సత్వరమే మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు, ఆర్.అజయ్‌కుమార్, జి.రామారావు, సిహెచ్.తిరుపతిరెడ్డి, హనుమంతసూరి, బి.భాస్కరరావు, రవికుమార్, మల్లికార్జునరావు, సూర్యప్రకాష్, ఎన్.రమేష్ పాల్గొన్నారు.

మంత్రి సురేష్ తీరుకు టిడిపి నిరసన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం లో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనను రాష్ట్ర మునిసిపల్ మంత్రి ఆదిమూల సురేష్ అడ్డుకోవడాన్ని నిరసిస్తూ టిడిపి కార్యకర్తలు శుక్రవారం రాత్రి నిరసన తెలిపారు. మంత్రి సురేష్ చర్యలకు నిరసనగా టిడిపి నాయకులు కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో టీఎన్ ఎస్ఎఫ్, దళిత సంఘాల లాడ్జి సెంటర్‌లో బైఠాయించి ధర్నా చేశారు. యర్ర గొండపాలెంలో వైసిపి నాయకుల తీరును టిడిపి నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ ఖండించారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డొక్కా మాణిక్యవరప్రసాద్ తదితరులు

'తత్వజ్ఞాన మహాకవి జయరాజ్'

ప్రజాశక్తి-గుంటూరు

శిలా నీవే, శిల్పి నీవే, శిల్పం నీవే, సందేశాత్మక తత్వ గీతంతో ఆధునిక భగవద్గీతను బోధించిన గొప్ప ప్రాకృతిక తాత్విక కవి జయరాజ్ అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వం ప్రసాద్ అన్నారు. సెంటర్ ఫర్ సోషల్ సైకాలజీ, స్టెప్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అభ్యుదయ తాత్విక, ప్రకతి కవి జయరాజ్‌తో నగరంలోని పలువురు సాహితీ వేత్తలు, ప్రజా కవు లు, అభ్యుదయ రచయితలతో స్థానిక బ్రాడీపేట మాజేటి గురవయ్య కళా శాల సమావేశ మందిరంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జయ రాజు రచించిన 26 తత్వ గీతాల 'శిలా నీవే, శిల్పి నీవే, శిల్పం నీవే' పుస్త కాన్ని ఆవిష్క రించిన అనం తరం మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ జయరాజు సాహిత్యంలో భారతీయ తత్వం, ప్రకతి ఆరాధన, సర్వప్రాణుల సమానత్వం, మానవ జీవిత విలు వలు పెనవేసు కొని ఉం టాయని ప్రశంసించారు. సభకు అధ్య క్షులు వహించిన సోషల్ సైకాలజీ అధ్య క్షులు ప్రొఫెసర్ నూతల పాటి అర వింద మాట్లాడుతూ ప్రస్తుతం విద్యా భ్యాసనలో విద్యా ర్థులకు పాఠ్యాం శాలతో పాటు మాన వీయ విలువలు, సంగీతము, సాహి త్యము, కళల పట్ల ఆసక్తి కలిగేలా తల్లి దండ్రులు పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్టెప్ సంస్థ వ్యవస్థాప కులు డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు, కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ మంచాల బోసు బాబు, జెవివి నాయకులు కృష్ణయ్య, ప్రజా గాయకుడు పివి రమణ పాల్గొన్నారు

పల్నాడు జిల్లాలో కరోనా కేసుల్లేవు : డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి-అచ్చంపేట

పిహెచ్‌సిని పరిశీలిస్తున్న జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి

పల్నాడు జిల్లాలో ఎక్కడా కరోనా కేసులు లేవని జిల్లా వైద్యారోగ్య శాఖా ధికారి డాక్టర్ శోభారాణి అన్నారు. అచ్చంపేటలోని పిహెచ్‌సిని శుక్రవా రం సందర్శించిన ఆమె విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో కరోనా కిట్లు సమృద్ధిగా ఉన్నాయని, జలుబు, జ్వరా లు ఉంటే వెంటనే పరీక్షలు చేయాలని చెప్పారు. మార్చిలో జిల్లాలో 39 కేసుల నమోదు కాగా 75 శాతం మం ది కోలుకున్నారని, మిగిలిన వారు వృద్ధులు కావటం, అనుబంధ రోగాలు ఉండడంతో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రభుత్వ వైద్యశాలలో ప్రస వించిన బాలింతలకు సురక్ష మాతృ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు, ఆరోగ్య ఆసరా పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు బాలింతల ఖాతాలో జమ చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా గర్భిణులకు ప్రతినెలా 9, 10 తేదీల్లో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. అచ్చం పేట పిహెచ్‌సికి నూతనంగా 108 అంబులెన్స్ మంజూరైనట్లు డిఎం హెచ్ఓ తెలిపారు. జిల్లాలోని నూత నంగా నిర్మించిన ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు వైద్యులు ఉంటారని, అచ్చం పేటకు అదనంగా మరొక వైద్యులు నియమించామని చెప్పారు.

తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షునిపై యువతి ఫిర్యాదు

అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద కేసు - పరారీలో నిందితుడు

ప్రజాశక్తి - నరసరావుపేట

తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు శాఖమూరి మారుతి నవీన్‌పై యువతి ఫిర్యాదు చేయడంతో టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది. రొంపిచర్ల మండలం సుబ్బయపాలేనికి చెందిన మారుతి నవీన్ నరసరావుపేట పట్టణ టిడిపి వ్యవహారాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కొంతమందిని సమీకరించి వారితో డ్యాన్స్ ప్రోగ్రాములూ నిర్వహిస్తుంటారు. ఈ నేపథ్యంలో నరసరావుపేట పట్టణ పరిధిలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన నిరీక్షణ అనే యువతి, మారుతి వద్ద నాలుగేళ్ల క్రితం డాన్స్ గ్రూప్‌లో చేరగా ఆమెకు మాయమాటలు చెప్పాడని, తనకు పెళ్లి కాలేదని నమ్మించి ఆమెతో పెళ్లి ఆశ చూపి సహజీవనం చేశాడని యువతి ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు గర్భం వచ్చాక పెళ్లి చేసుకోవాలని నిలదీస్తే అసలు విషయం చెప్పాడని, పెళ్లి అయ్యి పిల్లలు కూడా ఉన్నట్లు తెలిపాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతోపాటు తనను దుర్భాషలాడడని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిందితునిపై అట్రాసిటీ చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని, అయితే అతను పరారీలో ఉండడంతో గాలిస్తున్నామని డీఎస్పీ చిన విజయభాస్కర్‌రావు తెలిపారు.

పకడ్బందీగా పదో తరగతి మూల్యాంకనం

ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ దేవానందరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు స్టాల్ గరల్స్ హైస్కూల్‌లోని పదో తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి.దేవానందరెడ్డి శుక్రవారం సందర్శించారు. పరీక్ష పత్రాల మూల్యాంకన తీరును పరిశీలించారు. పరీక్ష పత్రాల మూల్యాంకనం చాలా జాగ్రత్తగా చేయాలని సూచించారు. మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు చల్లని తాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయటంపై అధికారులను అభినందించారు. మూల్యాంకనం పూర్తయ్యే వరకూ పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏసీఓలకు సూచించారు. కార్యక్రమంలో డిఇఓ పి.శైలజ, ఉప విద్యాశాఖ అధికారి కె.సుధాకర్‌రెడ్డి, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ వెంకటరెడ్డి, ఉర్దూ డిఐ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు జోజప్పను ఆస్పత్రికి తరలించే ప్రయత్నంలో తోటి ఉపాధ్యాయులు

మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

మ్యూల్యాంకనం నేపథ్యంలో నరసరావుపేట లోని వినుకొండ రోడ్డులో గల సెయింట్ ఆన్స్ పాఠశాలలో మూల్యాంకనం విధులు కేటా యించారు. అప్పటి నుండి విధులకు హాజరవుతున్న జోజప్ప శుక్రవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో భోజనం చేసిన అనంతరం అక్కడే కుప్పకూలారు. గమనించిన తోటి ఉపాధ్యాయులు వెంటనే కారులో స్థానిక ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని మృతుని స్వగ్రామానికి తరలించారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు. జోజప్ప మృతిపట్ల యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారథి సంతాపం తెలిపారు. అనారోగ్యంతో ఉండి స్పాట్ వాల్యూవేషన్ విధుల నుండి వెసులుబాటు కోరిన ఉపాధ్యాయులకు ఆ అవకాశం ఇవ్వాలని కోరారు. తీవ్రమైన ఎండలను తట్టుకునేలా మూల్యాంకన కేంద్రాల్లో వసతులు ఏర్పాటు చేయాలన్నారు.

స్థిరంగా మిర్చి ధరలు

(మొదటి పేజీ తరువాయి)

తగ్గిస్తున్నారని రైతులు వాపోతున్నారు. మిర్చి కొత్త సరుకు రావడం ప్రారంభమైన తర్వాత గత మూడు నెలల్లో నాలుగు దఫాలుగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలో అకాల వర్షాల వల్ల మిర్చి నాణ్యత తక్కువగా ఉందనే సాకుతో ధరలు తగ్గించారు. అంతేగాక విదేశీ ఆర్డర్లు కూడా 15 రోజులుగా నిలిచాయి. అంతేగాక రైతులు కోల్డ్ స్టోరేజిల్లో నిల్వకు ప్రాధాన్యం ఇవ్వడంలేదు. ఈ ఏడాది దిగుబడి తక్కువగా రావడంతో పెట్టుబడి అధికం కావడంతో, ధరలు ఆశించిన విధంగా రాకపోవడం వల్ల ఉన్న సరుకు విక్రయించుకుని సొమ్ము చేసుకుం టున్నారు. ఇళ్లల్లో నిల్వ చేసుకునే అవకాశం లేక కొంత మంది రైతులు కళ్లాల్లోనే విక్రయించుకుంటున్నారు.

ట్రాఫిక్ సమస్యలపై ఛైర్మన్ దృష్టి

మిర్చి యార్డులో ట్రాఫిక్‌ను నియంత్రణకు ఛైర్మన్ మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణదారులకు తగు సూచనలు చేశారు. రైతులకు అందించే ఉచిత మధ్యాహ్న భోజనం క్యాంటీన్‌లో తనిఖీలు నిర్వహించారు. మిర్చి దుకాణాల ఎదుట మిర్చి బస్తాలను క్రమ పద్ధతిలో ఉంచాలని చెప్పారు. ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న బస్తాలను క్రమపద్ధతిలో ఉంచాలని ముఠా కార్మికులకు సూచించారు. అనంతరం ఉచిత భోజనశాలను సందర్శించి భోజన నాణ్యతను పరిశీలించి, భోజనశాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతులకు నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలని కాంట్రాక్టరును ఆదేశించారు. అనంతరం రైతులతో కలిసి భోజనం చేశారు. ఛైర్మన్ వెంట యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి ఉన్నారు.

అగ్నికి 60 క్వింటాళ్ల మొక్కజొన్న ఆహుతి

ప్రజాశక్తి-నకరికల్లు

మొక్కజొన్న పంట దగ్ధమైన సంఘటన కుంకలగుంటలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కుంకుల గుంట గ్రామానికి చెందిన గూడూరు ముత్యాలు 1.75 ఎకరాలలో మొక్కజొన్న పంటను పండించి కుప్ప వేశాడు. అతని పొలం పక్కన గల మరొక రైతు మొక్కజొన్న దుబ్బలని కాల్చడానికి నిప్పు పెట్టగా గాలికి అగ్నికీలలు ఎక్కువై 60 క్వింటాళ్ల పంట మొత్తం దగ్ధమైనట్లు బాధితుడు తెలిపాడు. మరికొందరి పంట పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ నవాజ్ సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పంట మొత్తం దగ్ధం అవడంతో బాధితుడు వీరయ్య కన్నీరు మున్నీరవుతున్నాడు. సంఘటనా స్థలానికి నరసరావుపేట ఫైర్ ఇంజన్ అధికారులు చేరుకునే మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి- మేడికొండూరు

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని డోకిపర్రు శాంతినగర్ కాలనీలో శుక్రవారం చోటు చేసుకుంది. మేడికొండూరు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పేరేచర్ల గ్రామానికి చెందిన దేవరకొండ ఏసుబాబు (35) మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇంటి పైకప్పు వేసే పనులకు వెళ్తూ ఉంటాడు. రోజు మాదిరిగానే శుక్రవారం డోకిపర్రు గ్రామ పరిధిలోని శాంతినగర్ కాలనీలో ఒక ఇంటికి రేకులు వేయిచుండగా ప్రమాదవశాత్తు పై కప్పు వేయిచున్న ఇంటికి సమీపంలో ఉన్న కరెంటు పోలు కరెంటు వైర్లు తగిలి కరెంట్ షాక్‌నకు గురై కింద పడిపోయాడు. చుట్టుపక్కల వారు వెళ్లి చూడగా అప్పటికే ఏసుబాబు అప్పటికే మృతి చెందాడు.మృతునికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE
II ADDL.DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.NO: 319 /2020

Between:
Choudala Anji Reddy ... Petitioner
And
Sagiraju Usha Rani & Others
... Respondents

To,
R-2: Dakshana Murthy Prakash, S/o.Not Known, D.No:11-3- 98/5/4, Mahaboob guda, Secundrabad, Hyderabad-500061 (Driver of the Mahindra Bolero Bearing No: AP 37 TD 3569)

పై నెంబరు O.P లోని పిటీషనర్ తనకు యాక్షిడెంట్ లో తగిలిన గాయములకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు O.P. లో 2వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:04-05-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:04-05-2023

తోట శ్రీనివాసరావు,
పిటీషనరు తరపు అడ్వకేట్,
గుంటూరు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం సుందరయ్య నగర్ 22వ లైన్ డోర్ నంబర్ 12-1829 మువ్వల జయంతి తండ్రి మువ్వల పెరుమాళ్ళు (లేట్) కాపురాస్తులైన వారి ఇంటిస్థలం దస్తావేజులు డాక్యుమెంట్ నంబర్ 1864/1984 ఒరిజినల్ ది 15.04.2023 న జిరాక్సులు తీయు నిమిత్తం ఇంటి నుండి తాడేపల్లి సెంటర్‌కి వెళ్ళు సమయంలో మార్గ మధ్యంలో జారి పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు గానీ ఫోన్ నంబర్ కు గానీ తెలియ చేయగలరు.

చిరునామా
మువ్వల జయంతి తండ్రి మువ్వల పెరుమాళ్ళు
డోర్ నంబర్ 12-1829, 22వ లైను,
సుందరయ్య నగర్, తాడేపల్లి, గుంటూరు జిల్లా
ఫోన్ : 9440000055

NOTICE
IN THE COURT OF THE HON'BLE
II ADDL.DIST.JUDGE::GUNTUR
I.A. NO:195/2022, I.A. NO:196/2022 &
I.A. NO:197/2022 IN O.S.NO: 212 /2015

Between:
Komiri Durga Rao ......Petitioner/Plaintiff
AND
1)Bade Sankara Rao(Died),
2)Narisetty Venkata Rattamma and Others
....Respondents

To,
R-13: Smt.Challamsetty Roja, W/o.Sundara Rao, Yerrabalem Village, Mangalagiri Mandal, Guntur Dist.

పై నెంబరు దావాలోని I.A. No:195/2022, I.A. No:196/2022 & I.A. No:197/2022 పిటీషనులలో 13వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 28-04-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చుడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:28-04-2023

లంకా విజయ కుమార్,
లంకా వంశీ కృష్ణ,
పిటీషనర్/వాది తరపు అడ్వకేట్స్, గుంటూరు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT VIJAYAWADA.
O.S. NO. 1555/2022

Between:
Tangirala Daniel ... Plaintiff
and
Puli Rajaratnam and another
... Defendants

Defendant No.2 :
Green Stars Housing Estates Ltd., Rep. by its Director, Gantasala Krishna Rao,S/o Seetaramaiah, R/o.D.No. 12-7-21,Ganesh Rao Veedhi, Guntur Town, Guntur District.

పై నెంబరు దావాను, వాది ప్రతివాదులపై దాఖలు చేసుకొనగా 2వ ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 9-5-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు 2వ ప్రతివాది స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
విజయవాడ
తేది: 19-4-2023

శిఖా బెనర్జి,
కొటారి శ్రీనివాసరావు
వాది తరపు అడ్వకేట్స్
పటమట, విజయవాడ.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT VIJAYAWADA.
I.A. NO. 1700/2022 IN O.S. NO. 1553/2022

Between:
Tangirala Daniel ... Petitioner / Plaintiff
and
Puli Rajaratnam and another
... Respondents / Defendants

Respondent No.2 :
Green Stars Housing Estates Ltd., Rep. by its Director, Gantasala Krishna Rao,S/o Seetaramaiah, R/o.D.No. 12-7-21,Ganesh Rao Veedhi, Guntur Town, Guntur District.

పై నెంబరు దావా, అందు పిటీషన్‌ను ఇంజక్షన్ కోరుచూ దాఖలు చేసుకొని యున్నారు. సదరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటుకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనని కారణంగా కోర్టువారు ఈ పబ్లికేషన్‌ను ఆర్డర్ చేయుచూ ది. 9-5-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు 2వ రెస్పాండెంట్ స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
విజయవాడ
తేది: 19-4-2023

శిఖా బెనర్జి,
కొటారి శ్రీనివాసరావు
పిటీషనరు తరపు అడ్వకేట్స్
పటమట, విజయవాడ.

CHANGE OF NAME

I, **Smt.KOMANENI BRAMARAMBA** W/o **KOMANENI SURYA PRAKASA RAO,** Door No: 3-11, Karlapudi Village, Amaravathi Mandal, Palnadu District Pin: 522016, Shall henceforth be Known as **KOMATI BRAMARAMBA** W/o **KOMATI SURYA PRAKASA RAO.**

IN THE COURT OF THE MVACT CUM XXV TH ADDL CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
M.V.O.P.No. 619 of 2021

Between:
P Sivaramakrishna
... Petitioner
AND
K Sitha ramavva and others
... Respondents

To,
1. K. Srinivas Rao (Died) Per Lrs,
K. Sitha Ramavva,
W/o: Late Srinivasa Rao, age: Major,
Occ: Business, R/o. 14-91,
Veterinary Hospital Road, Chintal Bazar,
Kakumanu, Guntur District.

Please tatke notice that the Petitioners had filed the above case for grant of compensation for the injuries sustained by him in a motor vehicle accident which occurred on 01-03-2020 under the limits of P.S. Vattichaerukuru.

The above case is posted to 12-05-2023 at 10-30 AM for your appearance and counter. If you fail to appear before this Hon ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D. VENKAT RAMANA
Advocates
Counsels for the Petitioner
Office : Flat No. 212, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad-500036
Cell: 9848052455, 9848051707.

IN THE COURT OF THE MVACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT : AT HYDERABAD
M.V.O.P.No. 1887 of 2022

Between:
Gummadidala Anjana Devi
.... Petitioner
AND
APSRTC and others
... Respondents

To,
Respondent No.3
J. Chandra Reddy,
S/o. Basivi Reddy, Age: 42 Years,
Occ: Driver, R/o. 2-51, Kollipara Village,
Guntur District-522 304.

Please take notice that the petitioner had filed the above case for grant of compensation for the injuries sustained by her in a motor vehicle Accident Which Occured on 01-06-2022 under the limits of P.S. Tenali Rural.

The above case is posted to 12-05-2023 at 10.30 AM for your appearance and counter. If you fail to appear before this Hon ble Court on Specified date and time either in person or through an Advocate, else the case will be decided Exparte.

(BY ORDER OF THE COURT)
K. ANAND REDDY
D. VENKAT RAMANA
Advocates
Counsels for the Petitioner
Office : Flat No. 212, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad-500036
Cell: 9848052455, 9848051707.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సహాయ సంచాలకులు, గనులు మరియు భూగర్భ శాఖ
గుంటూరు

టెండరు నోటీసు నెం : 1008/Vg-Auction/2013 **తేది: 17-04-2023**

ఆంధ్రప్రదేశ్ చిన్న తరహా ఖనిజ నియమావళి - 1966 ప్రకారము షెడ్యూల్-1 నందు సూచించిన క్వార్ట్జ్ (పగిడి రాయి) ఖనిజమును, జిల్లా నిఘా స్క్వాడ్ సిబ్బంది రెవెన్యూ సర్వే నెంబర్లు 125/1 & 125/2 ఇమ్మాజిగూడెం గ్రామము, బెల్లంకొండ మండలంలలో జప్తు చేసిన 800 మెట్రిక్ టన్నుల క్వార్ట్జ్ (పగిడి రాయి) ఖనిజమును వేలం నిర్వహించుటకు సహాయ సంచాలకులు, గనులు మరియు భూగర్భ శాఖ, గుంటూరు వారు మొదటిసారిఎలక్ట్రానిక్ ఆక్షన్ (ఈ-ఆక్షన్) నిర్వహిస్తున్నారు. ఈ-వేలంలో పాల్గొనేందుకు ఆసక్తి గల వ్యక్తులు, సంస్థలు ఈ https://konu-golu.ap.gov.in పోర్టల్ ద్వారా పూర్తి వివరాలను పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు https://konu-golu.ap.gov.in ద్వారా 25-04-2023, ఉదయం 10.00 గం.ల నుండి అందుబాటులో ఉంటాయి.

మరిన్ని ఇతర వివరాల కోసం సంప్రదించగలరు. డి.వి.రంగకుమార్, సహాయ సంచాలకులు, గనులు మరియు భూగర్భశాఖ, గుంటూరు. ఫోన్ నెం: 9100688831.

సం/- డి.వి.రంగకుమార్,
సహాయ సంచాలకులు, గనులు మరియు భూగర్భ శాఖ, గుంటూరు.

SIMS COLLEGE OF PHYSIOTHERAPY
Mangaldas Nagar Guntur - 522 001
Cell: 9849503803, E: info@simscollege.ac.in
ADMISSION NOTIFICATION (2022-23)

COURSE	ELIGIBILITY
MPT (Master of Physiotherapy)	B.P.T.

SIMS College of Nursing
...an ideal tradition
Affiliated to Dr. YSR UHS, Recognised by INC,
ISO 9001-2015 Certified Institution, Mangaldas Nagar,
Guntur - 522 001. Cell : 98495 03803
ADMISSION NOTIFICATION (2022-23)
COURSES OFFERING : M.Sc. NURSING
✦ Medical & Surgical Nursing ✦ Mental HealthNursing
✦ OBG Nursing ✦ Community Health Nursing
✦ Child Health Nursing

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 1472/2022 ఇన్ ఓ.యస్.నెం. 945/2022

బిట్వీన్ :
Nuthalapati Vani ... పిటీషనర్ / వాది
ఎదిరి
Thalluri Vara Kumari and others...
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
R2 : Thalluri Chaitanya,
W/o Raju Paladugu
R3 : Thalluri Neelima
W/o Sunil Kumar Kanaparthi
R4 : Thalluri Ravi Kiran
S/o Late Jacharaiah
R5 : Thalluri Ravi Teja S/o late Jacharaiah
All are R/o D.No. 20-36-21/1, Library Road, Chinaravuru post, Tenali, Guntur District.

పై నెంబరు దావాలో ఐ.ఎ. 1472/2022 పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 3-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా: 3-5-2023

ఎన్.వెంకట మహేశ్వరరావు,
పిటీషనర్ / వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9676158237.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 945/2022

బిట్వీన్ :
Nuthalapati Vani ... వాది
ఎదిరి
Thalluri Vara Kumari and others...
... ప్రతివాదులు

To,
D2 : Thalluri Chaitanya,
W/o Raju Paladugu
D3 : Thalluri Neelima
W/o Sunil Kumar Kanaparthi
D4 : Thalluri Ravi Kiran
S/o Late Jacharaiah
D5 : Thalluri Ravi Teja S/o late Jacharaiah
All are R/o D.No. 20-36-21/1, Library Road, Chinaravuru post, Tenali, Guntur District.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 3-5-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా: 3-5-2023

ఎన్.వెంకట మహేశ్వరరావు,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి. సెల్ : 9676158237.

నాదెండ్ల మండలం గణపవరం కేంద్రంలో మంత్రి

అంగన్వాడీ కేంద్రాల్లో మంత్రి తనిఖీలు

ప్రజాశక్తి-నాదెండ్ల, యడ్లపాడు

నాదెండ్ల మండలంలోని గణపవరం, యడ్లపాడు మండలంలోని తిమ్మాపురం, యడ్లపాడు ఎస్సీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీచరణ్ శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పిల్లల చదువు, ఆరోగ్యం, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ, మౌలిక వసతులు తదితరాలను పరిశీలించారు. విధుల్లో నిర్లక్ష్యం వద్దని సిబ్బందికి సూచించారు.

కేకును కట్ చేస్తున్న ఆనందబాబు, జీవీ ఆంజనేయులు తదితరులు

25న సత్తెనపల్లిలో చంద్రబాబు బహిరంగ సభ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలో ఈనెల 25న జరిగే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు కోరారు. ఈ మేరకు సత్తెనపల్లిలోని ఎన్‌టిఆర్ భవన్‌లో టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవి ఆంజనేయులు, సత్తెనపల్లి నియోజకవర్గం పరిశీలకులు తాతా జయప్రకాష్ నారాయణ, మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని, అయినా పాదయాత్ర ఆగదని అన్నారు. కోడికత్తి కేసు నాటకమని ఎన్‌ఐఎ తేల్చిందని, వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ఎంపీ అవినాష్‌రెడ్డి పాత్రపై వైసిపి ప్రభుత్వం ఆందోళన చెందుతోందని అన్నారు. కేసుల నుండి ప్రజల దృష్టిని మరిల్చేందుకే లోకేష్ పాదయాత్రను, చంద్రబాబు నాయుడు సభలను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాలకు బానిసలు చేస్తూ రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మారుస్తున్నారని అన్నారు. అనంతరం చంద్రబాబు సభకు వేదిక ఏర్పాటుపై శరభయ్య హైస్కూల్ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వై.రామస్వామి, నాయకులు ఎన్.శౌరయ్య, ఎం.శివనాగమల్లేశరరావు పాల్గొన్నారు.

షుగర్, బీపీకి నేడు ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు గ్రామ అభివద్ధి కమిటీ, విజన్ ఫౌండేషన్ లింగారావుపాలెం ఆధ్వర్యంలో షుగర్, బిపి ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం యడ్లపాడులోని పిఆర్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. సీనియర్ డాక్టర్ లింగమల్ల మోహన్‌భాస్కర్, డాక్టర్ నూతలపాటి షణ్ముఖం, డాక్టర్ జి.సుమ వైద్యసేవలు అందిస్తారని, రెండు నెలలకు సరిపడా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు.

పాలీసెట్, ఎపిఆర్‌జెసి ఉచిత శిక్షణ ప్రారంభం

పిడుగురాళ్ల, వినుకొండలో కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

పిడుగురాళ్లలో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, యుటిఎఫ్, జెవివి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉచిత పాలీసెట్, ఎపిఆర్‌జెసి శిక్షణ కేంద్రాన్ని పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఈ శిక్షణను ఉపయోగించుకుని మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. పదో తరగతి తర్వాత ఏయే కోర్సులు చదవొచ్చు? వాటికి ఏ అవకాశాలు ఉంటాయి? అనే అంశాలను వివరించారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారధి మాట్లాడుతూ మంచి ఫలితాలను సాధించడంలో క్రమ శిక్షణ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. విద్యార్థులకు అవసరమైన మెటీరియల్, ఇతరత్రా సౌకర్యాలు కల్పనలు తాము పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.సాయి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి మరెన్నో కార్యక్రమాలను చేపట్టబోతున్నట్లు చెప్పారు. యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులను ప్రణాళికాబద్ధంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తరగతులు నిర్వహించి విద్యార్థుల నుంచి మంచి ఫలితాలు రాబట్టడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు నిర్వహణకు తామూ సహకరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, యుటిఎఫ్ నాయకులు కాసింపీరా, జమాల్, కృష్ణారెడ్డి, శివశంకర్, మరియదాసు, చంద్రశేఖర్, రోశయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

పాలిటెక్నికల్ కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయని, పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష రాయాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సూచించారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినుకొండ ప్రాంతీయ కార్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, పాలిటెక్నిక్ ఏపీఆర్జేసీ ప్రవేశానికి ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా లక్ష్మణరావు హాజరయ్యారు. మే 10వ తేదీన పాలిటెక్నిక్ ప్రవేశానికి పరీక్షలు ఉన్నాయని, పదవ తరగతి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. పాలిటెక్నిక్ పరీక్షలు 120 మార్కులకు జరుగుతాయని, మేథమెటిక్స్ 50, కెమిస్ట్రీ-30, ఫిజిక్స్-40 మార్కులకు రెండు గంటలపాటు పరీక్ష ఉంటుందన్నారు. పాలిటెక్నిక్ 3 సంవత్సరాలు పూర్తి చేయటం వలన ఈ-సెట్ ద్వారా ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశించవచ్చని వివరించారు. పాలిటెక్నిక్ ద్వారా ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నందున జీవితంలో త్వరగా సెటిల్ కావచ్చని చెప్పారు. ఏపీఆర్‌జెసిలో ప్రసిద్ధిగాంచిన నిమ్మకూరు, తాడిపూడి, వెంకటగిరి, నాగార్జునసాగర్, కొడిగనహళ్లి కాలేజీలు ఉన్నాయని, వీటి ద్వారా ఎంతో మంది ఐఎఎస్‌లు తయారయ్యారని తెలిపారు. పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఏపీఆర్జేసీకి దరఖాస్తులు చేసి ఎంట్రన్స్ పరీక్షలు రాసి ప్రవేశం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో నాలుగు త్రిబుల్ ఐటీ కాలేజీలు ఉన్నాయని, పదవ తరగతిలో 550 మార్కులుపైగా వచ్చిన విద్యార్థులు త్రిబుల్ ఐటీ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని చెపాపరు. ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశానికి యుటిఎఫ్ ఉచితంగా శిక్షణ ఇస్తుందని, ఈ అవకాశాన్ని వినుకొండ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు, ఆర్.విజయ్ కుమార్, శ్రీనివాసశర్మ, ఎస్.కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వినుకొండలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కెఎస్ లక్ష్మణరావు, హాజరైన విద్యార్థులు

దోచిపెట్టే విధానాలను తిప్పికొడదాం..

కొనసాగుతున్న సిపిఎం, సిపిఐ ప్రచారభేరి

ప్రజాశక్తి - రెంటచింతల

అంబానీ, ఆదానీలకు దోచిపెట్టడమే లక్ష్యంగా బిజెపి, మోడీ పాలన సాగుతోందని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపేందుకు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరీని మండల కేంద్రమైన రెంటచింతలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ప్రజా సంక్షేమం కరువైందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టిన ప్రధాని మోడీ కార్పొరేట్ శక్తులను కొమ్ము కాయడం దుర్మార్గమన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెరిగి నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అందడంతో పేదలకు జీవనం కష్టతరంగా మారిందన్నారు. ఈ విధానాలను నిలువరించేందుకు బిజెపిని సాగనంపాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్, కేతావత్ రంగనాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజలపై భారాల మీద భారాలు వేస్తూనే మరోవైపు దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి విధానాలను వ్యతిరేకిద్దామని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు.మండలంలోని తాళ్లపల్లిలో నిర్వహించిన ప్రచార భేరీలో ఆంజనేయ నాయక్ మాట్లాడారు. ఎన్నికలప్పుడు ప్రజల్ని మభ్యపెట్టి, ప్రలోభాలకు గురిచేసిన బిజెపి అనంతరం దేశాన్నే నాశనం చేస్తోందని మండిపడ్డారు. ఎన్నడూ లేని విధంగా నిత్యావసర ధరలు పెరిగాయని, వివిధ రంగాలకు బడ్జెట్లో నిధులూ తగ్గించారని చెప్పారు. ఇదే క్రమంలో కార్పొరేట్లకు మాత్రం రూ.లక్షల కోట్లు రాయితీలిచ్చారని విమర్శించారు. దీంతోపాటు ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు మత ఉద్రిక్తలను రెచ్చగొడుతోందని, ఈ విధానాలను నిలువరించేందుకు సాగే పోరాటాల్లో జనమంతా కలిసి రావాలని కోరారు. కార్యక్రమంలో బి.మహేష్, జి.శ్రీను పాల్గొన్నారు.

మృతుని కుటుంబీకులతో మాట్లాడుతున్న నాయకులు

కౌలురైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-నరసరావుపేట

ఆత్మహత్య చేసుకున్న కౌలురైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కౌలురైతు సంఘం, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని రావిపాడుకు చెందిన ఆముదాల శ్రీనివాసరావు అప్పుల బాధతో గురువారం ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మృతుని కుటుంబాన్ని కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె.రామారావు, వై.రాధాకృష్ణ, మండల కార్యదర్శి కె.ఆంజనేయులు, రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, నాయకులు పెద్దిరాజు శుక్రవారం పరామర్శించారు. నాలుగేళ్లుగా వ్యవసాయంలో వస్తున్న వరుస నష్టాలు వస్తున్నాయని, కౌలుకు చేస్తున్న 5 ఎకరాల్లో పెట్టిన పెట్టుబడులు రాక రూ.6 లక్షలకు పైగా అప్పులయ్యాయని, తండ్రికి చికిత్స కోసం మరో రూ.4 లక్షలు అప్పులయ్యాయని కుటుంబీకులు తెలిపారు. ఈ ఏడాది కూడా వ్యవసాయం కలిసి రాకపోవడంతో ఆ బాధను తట్టుకోలేక పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ రైతు, కౌలురైతుల ఆత్మహత్యలు ప్రభుత్వ వైఫల్యాలలేనని మండిపడ్డారు. శ్రీనివాసరావు మృతిపై ప్రభుత్వానికి అధికారులు నివేదించి, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. తక్షణ ఆర్థిక సాయంగా రూ.10 లక్షలివ్వాలని, పిల్లల చదువును ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని కోరారు. ఆ కుటుంబానికి పక్కా ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలన్నారు.

సిపిఎం నేత ఎర్ర సాంబిరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

మండలం లోని కాజా గ్రామ సీపీఎం సీనియర్ నాయకులు ఈదా ఎర్ర సాంబి రెడ్డి 11వ వర్ధంతిసభను శుక్రవారం నిర్వహించారు. తొలుత ఎర్ర సాంబిరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు ఆర్థల సాంబశివరావు అధ్యక్షతన సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. సిపిఎం అభివృద్ధికి ఎర్ర సాంబిరెడ్డి చేసిన కృషిని వివరించారు. సీపీఎం గ్రామ సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి కృషి చేశారని, సీపీఎం ఆధ్వర్యంలో 40ఏళ్లు గా గ్రామాభివృద్ధికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. నాడు గ్రామాభివృద్ధికి పాటు పడే ప్రజాప్రతినిధులు ఎన్నికయ్యేవారని, నేడు కోట్ల రూపాయలు ఉన్నవారే ఎన్నికవుతున్నారని చెప్పారు. సామాజిక స్పృహ కమ్యూనిస్టులకు మాత్రమే ఉంటుందని, వారే నిస్వార్థంగా ప్రజల కోసం పని చేస్తూ ఉంటారని చెప్పారు. నేడు బిజెపి లాంటి మతోన్మాద శక్తులు దేశానికి ప్రమాదకరం గా మారాయని చెప్పారు. అటువంటి బిజెపిని చూసి రాష్ట్రం లోని వైసిపి, టీడీపీ లు రెండూ దాసోహం అంటూ వ్యవహరిస్తున్నాయని చెప్పారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రవేశ పెట్టిన బడ్జెట్ లన్ని పెద్దల కోసం తప్పా పేదలకు ఏ మాత్రం ఉపయోగపడలేదు అన్నారు. ఒండున్నర లక్షల కోట్ల రూపాయల విలువ గల ఉక్కు ఫ్యాక్టరీ నీ రూ.36వేల కోట్లు కు అప్పగించేస్తున్నారని, అదాని, అంబానీ లు ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానం లోకి ఎలా వచ్చారో మోడి సమాధానం చెప్పాలన్నారు.

నివాళులర్పిస్తున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు

ప్రభుత్వ రంగ సంస్థలు ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు. భారతదేశం కి స్వాతంత్ర్య కోరని అర్ ఎస్ ఎస్, బిజెపి లను, గాంధీని హత్య చేసిన మతోన్మాద శక్తులను సాగనంపాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, బి. కోటేశ్వరి, తమ్మా ప్రసాద రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాపరెడ్డి, సింహాద్రి రామచంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోడీ, అమిత్‌షా జోడి దేశానికి పట్టిన పీడ

వాడవాడల సిపిఎం, సిపిఐ ప్రచార భేరీ

24న మంగళగిరిలో బహిరంగ సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మోడీ అమిత్ షా జోడి ఈ దేశానికి పట్టిన పీడను వదిలించుకుంటే తప్ప దేశం అభివృద్ధి చెందదని, మోడీని గద్దె దించుదాం భారతదేశాన్ని కాపాడుకుందాం..అని నాయకులు పిలుపిచ్చారు. రాజధాని గ్రామమైన కురగల్లులో శుక్రవారం ప్రచార భేరీ కార్యక్రమాన్ని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి, సిపిఐ మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ,రాష్ట్రంలోని వైసిపి ఏపీ రాజధానికి నమ్మకద్రోహం చేశారని విమర్శించారు. ఎనిమిది సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లోఒక్క రూపాయి కూడా ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి కేటాయించలేదని అన్నారు. వైసిపి మూడు రాజధానులు పేరిట అమరావతి రాజధానినీ విచ్చిన్నం చేసే కుట్రలు చేస్తుందని అన్నారు. రాజధాని అమరావతిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రోజుకో మాట చెబుతూ, ముసలి కన్నీరు కారుస్తూ కపట నాటకం ఆడుతుందని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేటర్ శక్తులకు కారు చౌకగా కట్టబెడుతుందని అన్నారు. ప్రచార భేరీ క్యాంపెయిన్ లో భాగంగా ఈనెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు మంగళగిరి ఆటోనగర్ వద్ద సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సభలో సిపిఎం పోలీట్ బ్యూరోసభ్యులు బివి రాఘవులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శికె రామకృష్ణ పాల్గొంటారని తెలిపారు. ప్రచార బేరి కార్యక్రమం కురగల్లు, నీరుకొండ బేతపూడి, నిడమర్రు, నవులూరు గ్రామాలలో పర్యటించి కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం భాగ్యరాజు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు కట్టపోగు ప్రకాశరావు, సిపిఐ మంగళగిరి మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఐ నాయకులు వెంకటరామయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపిని సాగనంపుదామని దేశాన్ని కాపాడుకుందాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఈమని అప్పారావు అన్నారు. మంగళగిరి రూరల్ మండలం చిన్న కాకానిలో సిపిఎం, సిపిఐ ప్రచార బేరి నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతు గత తొమ్మిది సంవత్సరాల కాలంలో నిత్యవసరకుల ధరలను విపరీతంగా పెంచిందని, మందుల ధరలు పేదవారికి అందుబాటులో లేకుండా చేశారని, పెట్రోల్, డీజిల్ ధరలు నానాటిక ఆకాశాన్ని అంటుతున్నాయని, గ్యాస్ ధరలు పేదవాడికి అందుబాటులో లేకుండా పోయిందని తెలిపారు. ప్రత్యేక దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయ వలసిన సమయం వచ్చిందని లేకపోతే మనందరి భవిష్యత్తు

చినకాకాని ప్రచారంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సిపిఎం నాయకులు ఈమని అప్పారావు

కురగల్లు ప్రచారంలో ఎం.రవి తదితరులు

వడ్డేశ్వరంలో సిపిఎం, సిపిఐ ప్రచారం

తెనాలిలో ప్రచారం


నాగులపాడులో

చీకటమయం అవుతుందని తెలిపారు. మోడీ అమిత్ షా లు కలిసి ఆదాని అంబానీలకు దేశంలో ఉన్న సహజ వనరులన్నింటినీ కట్టబెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు చిన్ని తిరపతయ్య, జి. బాబు వరప్రసాద్, కే. దాసు, పి. సుబ్బారావు, కే. సాంబశివరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొ న్నారు.

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మతోన్మాద బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాలని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అన్నారు. శుక్రవారం రాత్రి ఎంటిఎంసి పరిధిలోనీ వడ్డేశ్వరం గ్రామంలో సిపిఎం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మతోన్మాద, నిరంకుశ బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచార బేరి కార్యక్రమాన్ని వామపక్ష పార్టీలు నిర్వహించాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మసీదు సెంటర్‌లో జరిగిన ప్రచార కార్యక్రమంలో శివశంకరరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు అనేక చట్టాలు చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేట్ పరం చేసేందుకు కుట్ర పన్నిందని ఆయన అన్నారు. వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లు గా మార్చిందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మంగళగిరి నియోజకవర్గం ఏరియా సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య , సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి , సిపిఎం తాడేపల్లి మండల నాయకులు పల్లెకృష్ణ, వడ్డేశ్వరం పున్నయ్య, వడ్డేశ్వరం కోటేశ్వరరావు, ఎస్కే పాపాసాహెబ్, గుడిసె శ్రీనివాసరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి

కేంద్రంలో మోడీ సారధ్యంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 ఏళ్ల కాలంలో సామాన్యులపై భారమోపి, కార్పొరేట్లకు వరాలు కురిపిస్తున్నారని సిపిఎం సీనియర్ నాయకులు ములక శివ సాంబి రెడ్డి విమర్శించారు. సిపిఐ, సిపిఎం సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రచార యాత్ర పట్టణంలోని 27వ వార్డు పాండురంగపేటలో శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా సాంబి రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడచినా నివేశన స్థలాల కొరత, ఇరుకు గదుల్లో రెండు మూడు కుటుంబాలు నివసించడం పేదల దుస్థితికి నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. గ్యాస్ , కరెంట్ బిల్లులు, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి, పేద మధ్య తరగతి ప్రజలు ఇక్కట్లు పడుతున్నారన్నారని తెలిపారు. ఈ విధానాలకు కారణమైన బిజెపిని గద్దె దించాలని, ప్రజలు ఉద్యమించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్ వలి ,ఎన్. రాజ్యలక్ష్మి, సిపిఐ నాయకులు పల్నాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదనందిపాడు

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పెదనందిపాడు మండలంలోని నాగులపాడు గ్రామంలో ప్రచార భేరి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నాయకులు జంపని రామారావు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాల పాలనలో పేద, మధ్యతరగతివర్గాల పై తీవ్రభారాలు మోపారు అని తెలిపారు. లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాసి, బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కాపు వెంకట సుబ్బారావు, నాయకులు కొత్త వెంకటశివరావు, చుక్కా యానాదులు తదితరులు పాల్గొన్నారు.

రెండు ముక్కలైన తాడు ఒక్కటైంది

ఐదు సార్లు సమంగా కట్ చేసినా సమం కాని తాళ్లు

అబ్బురపరిచిన క్రాంతికార్ మ్యాజిక్ డెమో

ప్రజాశక్తి-తాడేపల్లి

తమ కళ్ల ముందే రెండు ముక్కలైన్న తాడు ఒక్కటైంది. విద్యార్థుల కేకలు, చప్పట్లతో దద్దరిల్లిపోయింది. ఐదు సార్లు సమంగా కట్ చేసినా సమంకాని తాళ్లు. సంభ్రమాశ్చార్యాలతో విద్యార్థులు. అందరి కళ్ల ముందే ఓ కాగితం తీసుకుని దానిని అందరి ముందు చుట్టలాగా చుట్టిన తరువాత అందులోంచి చైన్ రావడం చూసి ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు ఆశ్చర్యకితులయ్యారు. శుక్రవారం పెనుమాక జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాతూరు అరవింద సిబిఎస్‌బి పాఠశాల, మంగళగిరి అరవింద మోడల్ స్కూల్లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంద్రజాలికులు క్రాంతికార్ మ్యాజిక్ డోమో ప్రదర్శన వేలాది మంది విద్యార్థులను ఆలోచింపజేసింది. ప్రదర్శన అయిన తరువాత కూడా క్రాంతికార్‌ను చుట్టుముట్టి విద్యార్థులు మళ్లీ మళ్లీ ప్రదర్శన చేయమని వెంటపడ్డారు. తమకున్న అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. బ్లూ కలర్ క్లాత్‌ను చేతిలో ఉంచుకుని అదే చేతిలో నుంచి కోడిగుడ్డును తెప్పించడం విద్యార్థులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. మొత్తం పది రకాల మ్యాజిక్ ప్రదర్శనలు డెమో ఇచ్చారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో మే 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు కుంచనపల్లి అరవింద హైస్కూల్లో ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు మ్యాజిక్ శిక్షణ ఉంటుందని క్రాంతికార్ తెలిపారు. ఈ శిక్షణకు పెద్దసంఖ్యలో విద్యార్థులు వచ్చి నేర్చుకోవాలని ఆయన కోరారు. 40 నుంచి 50 మంది విద్యార్థులు ఒకే పాఠశాల నుంచి నేర్చుకోవడానికి ముందుకు వస్తే అక్కడే శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందుకు బాలోత్సవం నిర్వాహకులు కొంత ఖర్చు భరించడానికి ముందుకు వచ్చారని చెప్పారు. ఈ నెల 30వ తేదీలోపు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. బాలోత్సవం కోశాధికారి గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరగడానికి మ్యాజిక్ తోడ్పడుతుందని చెప్పారు. మ్యాజిక్ అంటే చిన్నపాటి లాజిక్ మాత్రనేనని స్పష్టం చేశారు. మాయలు మంత్రాలు తంత్రాలు అన్నీ మోసాలేనని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సిసి రోడ్డు, డ్రెయిన్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 21వ డివిజన్‌లో కోదండరామయ్య నగర్ 2వ లైన్‌లో రూ.50లక్షలతో, 24వ డివిజన్ చుట్టుగుంట బాష హోటల్ పక్కన రూ.29 లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు నిర్మాణానికి నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కుల, మత, పార్టీలకు అతీతంగా నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. జిఎంసి కౌన్సిల్ ఏర్పడ్డాక అభివద్ధి కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో ఇప్పటికే సుమారు రూ.150 కోట్లతో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని, వాటిలో ఇప్పటికే చాలా వరకూ పనులు పూర్తి కావచ్చాయన్నారు. ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ మాట్లాడుతూ టిడిపి హయాంలో అభివద్ధి పేరుతో గుంటూరుని గుంతలూరుగా మార్చారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కాంద్రుకుంట గురవయ్య, అడకా పద్మావతి, డి.ఈ.ఈ రమేష్ బాబు, ఎ.ఈ నాగవేణి పాల్గొన్నారు.

సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని మంత్రికి ఎంపీ వినతి

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి జీతాలు, ప్రమోషన్లు, పెన్షన్ సమస్యలు, బకాయిలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించుకునేందుకు రాజ్యాంగబద్ధంగా ఉన్న సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను గుంటూరులో ఏర్పాటు చేయాలని కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరెణ్ రిజిజును నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కోరారు. ఈ మేరకు మంత్రికి వినతిపత్రాన్ని శుక్రవారనం అందించారు. కేంద్ర ప్రభుత్వం కింద పబ్లిక్ సర్వీసెస్, పోస్టులకు నియమితులైనవారి సమస్యలకు సత్వర పరిష్కారం అందించడంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కీలక పాత్ర పోషిస్తుందని, దీని ద్వారా 91 శాతం పరిష్కారమయ్యాయని, ఎంతో ప్రాధాన్యత ఉన్న ఈ ట్రిబ్యునల్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పవర్‌లిఫ్టింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు జట్టు ఎంపిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనేందుకు పల్నాడు జిల్లా జట్టును పట్టణంలోని పవర్‌హౌస్ ఫిట్నెస్ సెంటర్‌లో శుక్రవారం ఎంపిక చేశారు. ఎంపికైన వారు ఈనెల 22, 23, 24 తేదీల్లో విశాఖపట్నం ఆంధ్ర యునవర్సిటీలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని పల్నాడు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి పసుపులేటి సురేష్ తెలిపారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ జిమ్‌రాజు, జి.ఆనంద్, జి.రమేష్, ఎస్.మణిరత్నం, టి.శంకర్, కె.పవన్‌కుమార్, జానీ, మస్తాన్, పి.విశ్వనాథ్, ఎం.సాంబశివరావు, శాంతయ్య పాల్గొన్నారు.

ఎంపికైన వారు వీరే..

సబ్ జూనియర్ 53 కిలోల విభాగంలో కె.కార్తిక్ (గురజాల), 66 కిలోల విభాగంలో ఎస్‌కె కరీం (సత్తెనపల్లి), జూనియర్ విభాగంలో ఎం.అనూష (కారెంపూడి), 53 కిలోల విభాగంలో ఎస్‌కె గౌస్ (సత్తెనపల్లి), 59 కిలోల విభాగంలో ఫ్రాన్సిస్, సౌరబ్ (సత్తెనపల్లి), 66 కిలోల విభాగంలో ఎన్.శరత్(వెన్నాదేవి), 74 కిలోల విభాగంలో పి.వంశీకృష్ణ, ఎన్.ఈశ్వర్ (సత్తెనపల్లి), 93 కిలోల విభాగంలో పి.అశోక్ (సత్తెనపల్లి), 120 కిలోల విభాగంలో ఎల్.శివనాగేశ్వరరావు (గుడిపూడి), మాస్టర్ విభాగం 105 కిలోల విభాగంలో కె.జ్యోతిబాబు (గురజాల) ఎంపికయ్యారు.

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం అన్నదానం

ప్రజాశక్తి - వినుకొండ

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం అన్నదానం నిర్వహించారు. భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, భవిష్యత్‌లోనూ కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమాన్ని కూచిపూడి వీరాంజనేయులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేశామన్నారు. ఎంవి.శర్మ, ఎ.రామలింగేశ్వరరావు, ఎ.కోటేశ్వరరావు, టి.శేషయ్య, జోజయ్య, నాగేంద్రుడు, దీక్షితులు, ఎ.వెంకటేశ్వరరావు, కె.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రజలకు సేవకులమనే భావన ఉద్యోగుల్లో ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నరసరావుపేట

అన్నివర్గాల ప్రజలకు సమాన సేవలను అందించడమే లక్ష్యంగా సివిల్ సర్వీస్ ఉద్యోగులు పని చేయడం ద్వారా జిల్లా ప్రగతికి బాటలు వేయవచ్చని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాల్‌లో శుక్రవారం జరిగిన 16వ సివిల్ సర్వీసెస్ డే'కు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ శాఖ అధికారి వినాయకంతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ గతంలో శాశ్వత శిస్తు వసూలు చేసే విధంగా జమిందారి విధానం అమలులోకి వచ్చిందని, వారికే శాశ్వత హక్కు ఉండేదని అన్నారు. ఆ తరువాతి కాలంలో కలెక్టర్ వ్యవస్థను ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. శిస్తు వసూలుతో అనేక భాధ్యతలను బ్రిటీష్ ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన పల్నాడు జిల్లా అనేక సవాళ్లను అధిగమిస్తూ ఏడాది పాటు ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో దగ్గరయ్యామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఉద్యోగులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వ అధికారులు నిస్వార్థంగా, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నందునే అభివృద్ధి సాధ్యపడుతున్నదని చెప్పారు.సంక్షేమ, అభివృద్ధి పథకాలు సమాజానికి తోడ్పడే విధంగా అమలు చేయడం ద్వారా సివిల్ సర్వెంట్స్ ప్రతిభ ప్రతిఫలిస్తుందన్నారు. అన్ని శాఖల ఉద్యోగులు సమిష్టిగా పని

హద్దు రాళ్ల ఏర్పాటును పరిశీలిస్తున్న కలెక్టర్

చేస్తూ ప్రతి ఒక్కరి పాత్రను రాజ్యాంగ బద్ధంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు సేవకులం అనే భావన ప్రభుత్వ సర్వీస్ లో ఉన్న ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అన్నారు. అనంతరం 16వ జాతీయ పౌర సేవల దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. జెసి మాట్లాడుతూ గతంలో ఇండియన్ సివిల్ సర్వీసెస్ అనేది ఉండేదని, దానిని ఎలాగైనా తీసివేయ్యాలని ఇండియన్ అడ్మిన్ స్టేటివ్ సర్వీసెస్ ఆలోచన చేశారని అన్నారు. ఇది ఒక్క ఉక్కుచట్రం లా పని చేసేలా అప్పటి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చాల గొప్ప ప్రసంగం చేశారని పేర్కొన్నారు.

రీసర్వే హద్దురాళ్ల పరిశీలన

జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకం కార్యక్రమ పనులు వేగవంతంగా చేపట్టాలని రెవెన్యూ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పల్నాడు జిల్లా నరసరావుపేట రూరల్ మండల పరిధిలో గుంతగార్లపాడు, వల్లపుచెరువు ప్రాంతాల్లో హద్దు రాళ్ల ఏర్పాటు పనులను శుక్రవారం పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా తొలి విడతలో 70 గ్రామాలకు గాను 1,39,633.58 ఎకరాలలో హద్దు రాళ్ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందుకోసం 2.08.386 హద్దు రాళ్ల ఏర్పాటు చెయ్యాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి వివరాలను పంపామన్నారు. ప్రభుత్వం ఇప్పటికి 1.58,913 హద్దురాళ్లు వచ్చాయని, అందులో ఇప్పటి వరకు 69,897 హద్దురాళ్లు వేశామని చెప్పారు. హద్దు రాళ్ల ఏర్పాటు పనులను సుమారు వంద టీమ్‌లు చేస్తున్నాయని తెలిపారు. సుమారు 50 రోవర్ల ద్వారా రోజుకు 4,500 హద్దు రాళ్లు వేసేందుకు మార్కింగ్ చేస్తున్నట్లు వివరించారు. సరాసరి ఒక్క రోజుకు సుమారు 50 టీమ్‌లు 3,400 హద్దు రాళ్లు వేస్తున్నారని, లక్ష్యం మాత్రం కనీసం రోజుకు 3,500 వరకు హద్దు రాళ్లు వెయ్యాల్సి ఉందని అన్నారు. రోజుకు 7 గ్రామాల్లో హద్దు రాళ్లు వేస్తున్నారని కలెక్టర్ వెల్లడించారు. ఇంకా 63 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకం ద్వారా గ్రామాల్లో హద్దు రాళ్లు వేసే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మరో 89,016 హద్దు రాళ్లు వేసే కార్యక్రమం 25 రోజుల పాటు కొనసాగుతుందని అన్నారు. మే 25 నాటికి హద్దు రాళ్ల ఏర్పాటును పూర్తి చేయాలని ఆదేశించారు. ఆర్డీఓ ఎం.శేషిరెడ్డిని పాల్గొన్నారు.

ఆస్పత్రిని పూర్తి చేయించలేని వైద్యారోగ్య శాఖా మంత్రి

విడదల రజినికి మాజీ మంత్రి పుల్లారావు సెల్ఫీ ఛాలెంజ్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రిని తాను 2018లో సాధించానని, 30 శాతం పనులు కూడా పూర్తయ్యాయని, అయితే కమీషన్ల కోసం ఆ పనులను మంత్రి విడుదల రజిని నిలిపేయించారని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆరోపించారు. ఎపిఎంఎస్, ఐడిసి అధికారులు, ఇంజినీర్ల అభ్యర్ధనతో పనులను మళ్లీ ప్రారంభించారని అన్నారు. సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా ఆస్పత్రిని శుక్రవారం సందర్శించిన పుల్లారావు మాట్లాడుతూ టిడిపి హయాంలో రూ.19 కోట్ల నాబార్డు నిధులు మంజూరు చేయించామని, నిధుల కొరత లేకున్నా పనులను తర్వాత వచ్చిన ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని పూర్తి చేయించలేని వైద్యారోగ్య శాఖ మంత్రి సామాజిక మాధ్యమాల్లో మాత్రం సంబంధం లేని కార్యక్రమాల ఫొటోలతో వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునే ప్రయత్నం చేస్తుంటారని ఎద్దేవ చేశారు. ఏరియా ఆస్పత్రికి అవసరమైన వసతులు కల్పించకుండా వైద్యులు, సిబ్బందిని నియమిస్తే ఏం లాభమని ప్రశ్నించారు. 2020 నుండి ఇన్‌పేషెంట్లకు భోజనాన్నీ పెట్టడం లేదని, పారిశుధ్యం కోసం వచ్చే డబ్బును మంత్రి అనుచరులు

పంచుకుంటున్నారన్నారని విమర్శించారు. ఎన్‌టిఆర్ జయంతి రోజు నుండి అన్న క్యాంటీన్‌ను పట్టణంలో ఏర్పాటు చేయనున్నామని, ఇన్‌పేషెంట్లకు రెండు పూటలా భోజనాన్ని క్యాంటీన్ నుండే అందిస్తామని చెప్పారు.

ఇదిలా ఉండగా పల్నాడు జిల్లాలోని సత్తెనపల్లి, పెదకూరపాడు, గుంటూరు జిల్లాలోని తాడికొండ నియోజకవర్గాల్లో టిడిపి అధినేత చంద్రబాబు ఈనెల 25, 26, 27 తేదీల్లో పర్యటిస్తారని పుల్లారావు తెలిపారు. ఆయా నియోజకవర్గాల్లోనే బహిరంగ సభల్లో చంద్రబాబు పాల్గొంటారని, అదే ప్రాంతాల్లో బస చేస్తారని చెప్పారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకుందని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు శుభాకాంక్షలు తెలిపారు.

సత్తెనపల్లిలో సత్తెన్న విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

మాట్లాడుతున్న మంత్రి రాంబాబు

సత్తెనపల్లి చరిత్రలో ముఖ్యమైన వారిలో సత్తెన్న ఒకరని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని తాలుకా సెంటర్‌లో వడ్డెర సత్తెన్న విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రాంబాబు మాట్లాడుతూ సత్తెనపల్లిలో పుట్టిన వారికి ఇక్కడ పాలించిన వారికి సత్తెనపల్లి చరిత్ర చాలామందికి తెలియదని, సంవత్సరం క్రితం కొంతమంది తనకు పట్టణ చరిత్ర తెలపటంతో అది తనకు తెలిసిందని అన్నారు. వడ్డెర సంఘం డైరెక్టర్ రామస్వామి సహకారాన్ని తీసుకొని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వచ్చినప్పుడు తనకు ఎంతో సంతోషం కలిగిందన్నారు. వడ్డెర సామాజిక తరగతికి సిఎం జగన్ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం అని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి కారుమురి నాగేశ్వరరావు, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్సీలు చంద్రగిరి యేసురత్నం, మర్రి రాజశేఖర్, నాయకులు డొక్కా మాణిక్య వరప్రసాద్, తాడిశెట్టి మురళి, పెండెం బాబురావు, నిమ్మకాయల రాజనారాయణ, గీతా హాసంతి, దేవళ్ల రేవతి, కర్నాటి రాంబాబు, దుర్గా కిషోర్, వేముల శివ, చల్లంచర్ల సాంబశివరావు, బాసు లింగారెడ్డి పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థి దేశవ్యాప్త యాత్ర

ప్రజాశక్తి-ఈపూరు

రోవింగ్ సనోజ్‌కు స్వాగతం పలుకుతున్న దేవసహాయం

వివిధ ప్రాంతాల్లోని ప్రజల జీవన విధానం, స్థితిగతులపై పరిశీలన కోసం ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఇంజినీరింగ్ విద్యార్థి రోవింగ్ సనోజ్ దేశవ్యాప్త యాత్ర చేపట్టారు. 183వ రోజు యాత్రలో భాగంగా శుక్రవారం ఈపూరుకు చేరుకున్నారు. ఆయనకు సిఐటియు నాయకులు మేడికొండ దేవసహాయం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సనోజ్ మాట్లాడుతూ పాదయాత్రలో ఆయా రాష్ట్రాల్లో ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, జీవన స్థితిగతులు, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 4540 కిలోమీటర్లు యాత్ర చేశానన్నారు. 365 రోజులలో దేశవ్యాప్త యాత్ర పూర్తి చేసి పరిశీలించిన అంశాలను పుస్తకం రాయనున్నట్లు తెలిపారు.

రంజాన్ సందర్భంగా చీరలు పంపిణీ

ప్రజాశక్తి - పెదకూరపాడు

రంజాన్ సందర్భంగా పేద ముస్లిమ్ మహిళలకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మలపాటి శ్రీధర్ శుక్రవారం చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం 1985లోనే అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. యువత స్వయం ఉపాధి కోసం వ్యక్తిగత రుణాలు, ఇతర అభివృద్ధి పనులు చేసిన ఘటన టిడిపికి దక్కుతుందన్నారు. టిడిపి ప్రభుత్వం అమలు చేసిన దుల్హన్, రంజాన్ తోఫా పథకాలను వైసిపి రద్దు చేసిందని విమర్శించారు.

పేరెంట్స్ కమిటీ సభ్యులకు 24-29 తేదీల్లో శిక్షణ

ప్రజాశక్తి-రొంపిచర్ల

హెచ్‌ఎంల సమావేశం స్థానిక బిసి కాలనీలోని మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ఎంఇఒ కె.పి.బాబురెడ్డి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల పేరెంట్స్ కమిటీ సభ్యులకు ఈ నెల 24-29 తేదీల్లో సోషల్ ఆడిట్‌పై శిక్షణ ఉంటుందని చెప్పారు. పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ సభ్యులు అందరూ హాజరయ్యేలా హెచ్‌ఎంలు ప్రోత్సహించాలని చెప్పారు. అనంతరం హెచ్‌ఎంలకు శిక్షణివ్వగా రిసోర్స్ పర్సన్లుగా పి.రవితేజ, ఎం.శారద వ్యవహరించారు. ఎంఆర్‌సి పచ్చవ రామకృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు నగర కమిషనర్

ఫీజు బకాయిల వసూలుకు ప్రత్యేక కార్యాచరణ

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ప్రకటనల బోర్డులకు సంబంధించిన ఫీజుల బకాయిల వసూలుకు ఈ నెల 25న ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని పట్టణ ప్రణాళిక అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో బకాయిలు చెల్లించిన ప్రకటనల బోర్డులకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు ప్రక్రియ ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని, ఈనెల 25న మీడియా డివైజ్ ఫీజుల బకాయిదార్ల నుండి ఫీజుల వసూలు చెల్లించనివారిపై చట్టపర చర్యలు తీసుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. రోడ్ల విస్తరణ జరిగిన ప్రాంతాల్లో టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్లు మూర్తి, కోటయ్య, ఏసిపిలు కాలేష, బాబురావు, అజయ్ కుమార్, అశోక్‌కుమార్, సర్వేయర్లు సునీల్ కుమార్, హరికృష్ణ, టిపిఎస్‌లు పాల్గొన్నారు.

వీవర్స్ కాలనీలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని వీవర్స్ కాలనీలో శుక్రవారం ' మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా చిరంజీవి సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.

వైసిపి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - తాడికొండ

ముస్లింలకు వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుం దని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు శుక్రవారం తాడికొండ అడ్డరోడ్డు వద్ద నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, జెడ్పి చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, ఎమ్మెల్సి లేళ్ల అప్పిరెడ్డి,ఎమ్మెల్యే మద్దాలగిరి, ఎంపిపి నర్గీస్, పాల్గొన్నారు

వడ్డేశ్వరంలో పేద మహిళలకు చీరల పంపిణి

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటీఎంసీ ప రి ధి. లో ని వడ్డేశ్వరం గ్రామం లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియో జకవర్గ ఇన్చార్జి షేక్ సలీం ఆధ్వర్యంలో, రంజాన్ పండుగను పురస్కరించుకొని, వడ్డేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద,150 మంది పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి హాజ రయ్యారు. మస్తాన్‌వలి మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి మండల కార్యదర్శి పఠాన్ సుభాని, గోలి సాంబశివరావు జల్సా, పాల్గొన్నారు.

రంజాన్ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్ :రంజాన్ పండుగ సందర్భంగాఖుద్దూస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,.రెడ్ క్రాస్ తెనాలి డివిజన్ కన్వీనర్, పొలిటికల్ లీడర్ డాక్టర్ అబ్దుల్ ఖుద్దూస్ శుభాకాంక్షలు తెలిపారు. **మేడికొండూరు:** మండల పరిధిలోని పేరేచర్లలోని ఆపిల్ పాఠశాలలో రంజాన్ పండుగ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అజయ్‌కుమార్ మాట్లాడారు. **ఫిరంగిపురం:** ఫిరంగిపురం మండలం అమీనాబాద్‌లోని జిడిసిసి బ్యాంక్ చైర్మన్ లాల్ పురం రాము ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త , కత్తెర సురేష్ కుమార్ పాల్గొన్నారు.

తొలగించిన పారిశుధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోండి

ప్రజాశక్తి-తాడేపల్లి

తమకు సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేసిన గుంటూరు నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులపై అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం, వారిని విధుల నుంచి తొలగించడం అన్యాయమని, దీనిని ఖండిస్తున్నామని సిఐటియు పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, మున్సిపల్ యూనియన్ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం తాడేపల్లి పట్టణంలోని కృష్ణనగర్, నులకపేట, పాత పంచాయతి కార్యాలయాల వద్ద జరిగిన నిరసన కార్యక్రమాల్లో వారు పాల్గొని మాట్లాడారు. అక్రమంగా తొలగించిన పారిశుధ్య కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సంబంధిత నగరపాలక సంస్థ అధికారులను డిమాండ్ చేశారు. విధుల నుంచి తొలగించిన కార్మికుల్లో ఒకరైన విమల మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి కారణమైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కె.వెంగమ్మ, కొండయ్య, రాంబాబు పాల్గొన్నారు.

24న సభకు తరలిరండి

కార్మిక హక్కులను కాలరాస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక శ్రమను కారుచౌకగా కార్పొరేట్లకు దోచిపెడుతున్న బిజెపి విధానాలకు నిరసనగా ఈ నెల 24న మంగళగిరిలో జరిగే బహిరంగ సభకు కార్మికులు పెద్దఎత్తున తరలిరావాలని సిపిఎం నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు కోరారు. మంగళగిరి ఆటోనగర్‌లో జరిగే ఈ బహిరంగ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హాజరవుతారని చెప్పారు.

ఫిష్ ఆంధ్రా మినీ అవుట్ లెట్ ప్రారంభం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

వినియోగదారులకు నాణ్యమైన చేపలను తక్కువ ధరకే అందించాలనే ఉద్దేశంతో ఫిష్ ఆంధ్ర మినీ అవుట లెట్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఆళ్ల రామకష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు పేర్కొన్నారు. మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం డాన్ బాస్కో ఉన్నత పాఠశాల ఎదుట నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా మినీ అవుట్ లెట్ ను శుక్రవారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ యర్రబాలెం డాన్ బాస్కో ఉన్నత పాఠశాల ఎదుట ప్రభుత్వ స్థలంలో ఏర్పా టు చేసిన ఫిష్ ఆంధ్రా మినీ అవుట్ లెట్‌ను తమ చేతుల మీదుగా ప్రారంభించడం సంతోషంగా ఉంద న్నారు.

యర్రబాలెం సచివాలయ భవనాల ప్రారంభోత్సవం

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి లో శుక్రవారం యర్రబాలెం - 1 , 2 సచివాలయ భవనాల ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయల వ్యవస్థ ద్వారా పరిపాలన విభాగంలో ఒక విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ కార్యక్రమం కూడా గ్రామస్థాయి నుంచే నేరుగా ప్రజలకు చేరడానికి ఈ సచివాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ యు.శారదాదేవి పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై నిలదీసిన సర్పంచ్‌లు

ప్రజాశక్తి-మేడికొండూరు

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు గ్రామాల్లోని విద్యుత్ సమస్యలపై అధికారులను నిలదీశారు. ఎంపీపీ మన్నవ స్వప్న అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

మందపాడు గ్రామ సర్పంచ్ ఆవులు సంజీవరెడ్డి గ్రామంలోని ప్రజలంతా తమ కార్యాలయానికి కేవలం విద్యుత్ సమస్యలతోనే వచ్చి కన్నీటి పర్యంతం అవుతున్నారని, నిరుపేద ఇంటికి లక్ష రూ.15 వేల బిల్లు,రెండు మీటర్లు ఉంటే ఎలా వేశారని, రెండు మీటర్లు మీరు అసలు ఎందుకు ఇచ్చారని, ఇప్పుడు ఆ బిల్లు వాళ్ళు ఎలా కడతారంటూ విద్యుత్ అధికారుల తీరుపై మండిపడ్డారు. 'సమస్యలు తీర్చేందుకు నన్ను గ్రామ ప్రజలు ఎన్నికల్లో గెలిపించుకున్నారని,సమస్యలు నేను తీర్చకపోతే ఇంక నేను ఎందుకు' అని ఆయన అన్నారు.ఈ విషయంపై ఉన్నత అధికారులు జోక్యం

మాట్లాడుతున్న వైసిపి తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్

చేసుకొని సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో అన్ని గ్రామాల సర్పంచులు శాంతించారు. ముఖ్యఅతిథి సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

.ప్రభుత్వ అధి కారులు ప్రజలకు కావాల్సిన సేవలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పి టిసి సభ్యులు కందుల సిద్దయ్య, తహశీల్దార్ కరుణ కుమార్,ఎంపిడిఒ శోభారాణి తదిత రులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో సత్తా చాటుతున్న 'ఇంటెల్' విద్యార్థి

ప్రజాశక్తి- మేడికొండూరు

మండల పరిధిలోని పేరేచర్ల జం క్షన్లో ఉన్న ఇంటెల్ పాఠశాల విద్యార్థి అనంతపురంలో జరుగుతున్న అండర్ 17 టెన్నిస్ బాల్ క్రికెట్ రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తా చాటుతున్నాడని డైరెక్టర్ డాక్టర్ జయ కుమార్, ప్రిన్సిపాల్ అశోక రాణి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.తమ పాఠశాలలో

10వ తరగతి చదువుతున్న బొడ్డు భరణి శంకర్ అనంతపురంలో జరుగుతున్న రెండు మ్యాచ్‌ల్లో 3 వికెట్లు తీసి,38 పరుగులు చేసి అల్ రౌండ్ ప్రతిభ కనబరిచి టీమ్ గెలుపులో కీలకంగా మారారని అన్నారు. ఇంటెల్ పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తెచ్చా డని,రానున్న రోజుల్లో భరణి అనేక విజయాలు పట్టుదలతో సాధిస్తాడని, పాఠ శాలకు మంచి పేరు తెస్తాడంటూ వారు ఆనందం వ్యక్తం చేశారు.

సహజ వనరుల దోపిడీపై పోరాటం ఆగదు

మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్

ప్రజాశక్తి - చేబ్రోలు:

మండలంలోని వీరనాయకుని పాలెంలో దళితుల భూముల్లో జరిగిన తవ్వకాలపై కలెక్టర్‌కు,మైనింగ్ అధికారులకు,విజిలెన్స్ అధి కారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు.మండల టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మాఫి యాలో స్థానిక శాసనసభ్యుడు భాగస్వామి కావడం వల్లే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, మైనింగ్ మాఫియాలో పోలీస్ శాఖ ప్రముఖ పాత్ర వహిస్తోందని ఆరో పించారు. రైతులు పొలాల్లోకి గ్రావెల్ లారీలు వెళ్లకుండా ఏర్పాటు చేసుకున్న కంచెను కూడా పోలీసులే స్వయంగా తొలగించి, లారీలను పంపిస్తున్నారని అన్నారు. ఈ విషయమై గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సబ్ కలెక్టర్ ను వేసి చర్యలు తీసుకుంటామని చెప్పి ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమ ర్శించారు. దళితుల భూముల్లో అక్రమ మైనింగ్ జరుగుతూనే వుందని అన్నారు. వడ్లమూడిలోని నక్కల కుంటను తోడేస్తున్నారని, గ్రామ అవసరాల పేరుతో పర్మిషన్ తీసుకుని మట్టిని బయటకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని, తాము త్వరలో కోర్టుకు వెళతామని చెప్పారు. ప్రభుత్వ యం త్రాంగం స్పందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు.

నాటక కళాకారుడు చిరంజీవికి సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్టీఆర్ శకపురుషుని శతజయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని థియేటర్లో శుక్రువారం ఎన్టీఆర్ నటించిన మేలుకొలుపు చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. రోజుకొక కళాకారులను సత్కరించే కార్యక్రమంలో ప్రముఖ పౌరాణిక, సాంఘిక నాటక కళాకారుడు పసుపులేటి చిరంజీవిను ఎరుకలపూడి టీడీపీ నాయకులు ఎం బ్రహ్మానందం, ఖాసిం పఠాన్, పవన్,ఎం వెంకట్, సిహెచ్ సుబ్బారావు, ఎం నాగ మల్లేశ్వరరావులు ఎన్టీర్ జ్ఞాపికను అందజేసి సత్కరించారు.

27న పాత సామగ్రి వేలం

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండలోని ఏ.పి గురుకుల పాఠశాల-బాలురు (రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) నందు ఈ నెల 27 తేదీన పాత ఇనుము ,పాత చెక్క సామాగ్రి ని బహిరంగ వేలం వేయునట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఏ. బాలశ్రీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం లో పాల్గొనదలచినవారు ఈ నెల 22 నుంచి ప్రిన్సిపాల్ రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, తాడికొండ పేరుతో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నందు రూ. 5 వేలు డి.డి. రూపంలో ధరావత్తు జమచేయాల్సివుంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 9866559633 నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

వైసిపికి మునగపాటి రాజీనామా

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్టణ వైసీపీ నాయకులు, శివాలయం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మునగపాటి వెంకటేశ్వరరావు, భార్య విజయలక్ష్మి వైసిపి పార్టీకి శుక్రవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి అందజేశారు. వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేసినట్లుగా వెంకటేశ్వర్లు తెలిపారు.

నేటి నుంచి ఎస్‌ఆర్‌ఎంలో సాంస్కృతిక కళా ఉత్సవం

రేపు ప్రఖ్యాత ప్లేబ్యాక్ సింగర్ అర్మాన్ మాలిక్ రాక

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్ :ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో జాతీయస్థాయి సాంస్కృతిక కళా ఉత్సవం-2023 నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 22, 23 తేదీల్లో విద్యార్థులు హోరెత్తించే సంగీత, నత్య, కళా ప్రదర్శన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కల్చరల్ ఫెస్ట్‌ను ఇన్ఫినిటస్ పేరిట ఘనంగా నిర్వహించేందుకు స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పాట్లు చేసింది. శనివారం ఉదయం 9.30 గంటలకు వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కే ఆరోరా ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సింగింగ్, డ్యాన్స్, ఫోటోగ్రఫీ, పెయింటింగ్, స్టోరీ. రైటింగ్, క్విజ్ పోటీలను నిర్వహించనున్నారు. అంతేకాకుండా సందేశాత్మక షార్ట్‌ఫిల్మ్‌లను ఎంపిక చేసి విద్యార్థులను ప్రోత్సహించనున్నారు. 23న ఉదయం మిస్టర్ అండ్ మిస్ యూనివర్సిటీ పోటీలను కూడా నిర్వహించనున్నారు. మొత్తం 2000 మందికి పైగా విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొనేందుకు తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. 23వ తేదీ సాయంత్రం ప్రఖ్యాత ప్లేబ్యాక్ సింగర్ అర్మాన్ మాలిక్ (బుట్ట బొమ్మా... బుట్టబొమ్మా సింగర్) మ్యూజికల్ నైట్ నిర్వహించనున్నారు.

లైసెన్సు లేని నర్సరీలపై చర్యలు

ప్రజాశక్తి-ఈపూరు

లైసెన్స్ అందజేస్తున్న అధికారి నవీన్ కుమార్

లైసెన్సు లేని నర్సరీలపై శాఖా పరమైన చర్యలు ఉంటాయని నరసరావుపేట ఉద్యాన శాఖ అధికారి నవీన్ కుమార్ అన్నారు. మండలంలోని షెడ్ నెట్ నర్సరీలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ మిరప ధరలు ఆశాజనకంగా ఉండటంతో రైతులు మిరప పంట సాగు వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారన్నారు. రైతులకు నాణ్యమైన మొక్కలను అందించేలా నర్సరీ యజమానులకు పలు సూచనలు చేశామన్నారు. నర్సరీలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు ఉద్యాన శాఖ నుండి లైసెన్సు పొందాలన్నారు. గతంలో లైసెన్సు పొందిన వారు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. విత్తన కొరత లేకుండా, నాసిరకం విత్తనాలు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతులు అందుబాటులో ఉన్న రైతు భరోసా కేంద్రాలలో మేలైన విత్తనాల కోసం ఇండెంట్ పెట్టుకోవాలన్నారు. దుకాణాలలో కొన్నట్లయితే తప్పనిసరిగా లాట్ నెంబర్ ఉండేలా చూసుకోవాలన్నారు. హైబ్రిడ్ రకాలే కాకుండా లామ్ ఫాం విడుదల చేసిన రకాలు ఐ ఐహెచ్‌ఆర్ రకాలు మంచి దిగుబడులు ఇస్తున్నాయన్నారు. ఆయనతోపాటు ఇనిమెల్ల ఉద్యాన శాఖ సహాయకులు పి ఎలియా ఉన్నారు.

3న దుగ్గిరాలలో పసుపు రైతుల రాష్ట్ర సదస్సు

మార్క్‌ఫెడ్ ద్వారా పసుపు కొనుగోలు చేయాలని వినతి

ప్రజాశక్తి -దుగ్గిరాల

తహశీల్దార్‌నకు వినతి పత్రం ఇస్తున్న ఎం హరిబాబు, జొన్నా తదితరులు

మేనెల మూడో తేదీన దుగ్గిరాలలో నిర్వహి ంచనున్న పసుపు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం హరిబాబు కోరారు. స్థానిక సంఘం కార్యాలయంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో పసుపు రైతులకు మద్దతు ధర లభించడం లేదని, పసుపు గిట్టుబాటు ధర కల్పించి మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయాలన్నారు. పసుపు, మొక్కజొన్న, జొన్న పంటలకు ప్రభుత్వం నిధులు ఏర్పాటు చేయాలన్నారు. ఇతర రాష్ట్రాలలో ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసిందని మన రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రైతు సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి రైతులు హాజరై సదస్సును జయప్రదం చేయాలని ఆయన కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ మాట్లాడుతూ 2021లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.6,850లకు ప్రభుత్వం కొనుగోలు చేయటం లేదని ప్రస్తుతం ఖర్చులు పెరిగాయని, అకాల వర్షాల వల్ల పంట దెబ్బతిన్నందువలన పసుపు పంటకు రూ.10వేలు కనీసం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని ఆయన కోరారు. నాయకులు వల్లభనేని సాంబశివరావు మాట్లాడుతూ మొక్కజొన్న, జొన్న కొనుగోలు కేంద్రాలకు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని, పేద రైతులు నిల్వ చేసుకోలేరన్నారు. అకాల వర్షాలతో పసుపు రైతులు నష్టపోయారని, రైతుల బకాయిలను రద్దు చేయాలన్నారు. నిబంధనలను సడలించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం పసుపు, మొక్కజొన్న, జొన్న కొనుగోలు చేయాలన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కె మల్లేశ్వరికి నాయకులు వినతి పత్రం ఇచ్చరు. కార్యక్రమంలో ఎం నాగమల్లేశ్వరరావు, ఎస్ యోగేశ్వరరావు, పి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న చిన్నారులు

కెఎల్‌పిలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో శుక్రవారం యుకెజి గ్రాడ్యుయేషన్ డే ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రథినీచౌదరి, ఏఓ వెంకట్రావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయటానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు చేసిన ర్యాంప్‌వాక్, చిన్నారుల నృత్యాలు, గేయాలాపన ఆకట్టుకున్నాయి.

ప్రజల అంచనాలకు అనుగుణంగా పనిచేయాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్, జెసి ఇతర అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల అంచనాలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలు అందించటం ద్వారానే సమర్థవంతమైన పరిపాలన సాధ్యం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీఆర్సీ హాల్లో జరిగిన 16వ సివిల్ సర్వీసెస్ డే కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారి, సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశంలో వివిధ బాషలు, జాతులు, వర్గాల ప్రజలకు గతం, ప్రస్తుత కాలాలతో పాటు భవిష్యత్తులోను మెరుగైన ప్రభుత్వ సేవలను అందించేలా పటిష్టమైన పరిపాలనా వ్యవస్థకు దేశంలోని అనేక మంది సివిల్ సర్వీసు అధికారులు గట్టి పునాది వేశారన్నారు. కాలక్రమేణ వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రభుత్వ సేవల్లోను వివిధ సంస్కరణల ద్వారా పారదర్శకత పెరిగిందని, ప్రభుత్వ సేవలను మరింత వేగంగా అందించాలని ప్రజల అంచనాలు పెరిగాయన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారానికి కార్యాలయాలకు వచ్చినప్పుడు వారికి కనీస మర్యాదతో ఓపిగ్గా సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలన్నారు. అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ జాతీయ పౌరసేవల దినోత్సవం ప్రతిజ్ఞను అధికారులు, ఉద్యోగులతో చేయించారు. సభలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సాయిశ్రీ, ఎస్‌ఎస్‌ఏ ఏపీసీ విజయలక్ష్మి, ఏపి రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కిరణ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

25న మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గుంటూరు

కాలేజిలో ఇన్ఫోసోర్స్ కార్పొరేషన్, హైదరాబాద్ వారు ఈనెల 25వ తేదీన ఉదయం 11 గంటలకు జాబ్‌మేళా నిర్వహించున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ ఆపరేటర్స్, టెక్నీషియన్స్ పోస్టులకు ఇంటర్యూలు జరుగుతాయన్నారు. 10వ తరగతి, ఐటిఐ, డిప్లోమా (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్, మెకానికల్ బ్రాంచి) విద్యార్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని, అర్హతను బట్టి రూ.10వేల నుండి రూ.15వేల వరకూ వేతనాలు ఉంటాయన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్‌లో పనిచేయాల్సి ఉంటుందని, అనుభవం ఉన్న అభ్యర్థులకు వేతనం ఎక్కువ ఇచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ ఇంటర్యూలకు హాజరై ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అభ్యర్థులు వారి విద్యార్హత, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రెండు ఫోటోలు తీసుకొని రావాలన్నారు. అదనపు సమాచారం కోసం 7013717319 (ప్రభావతి) నంబరులో సంప్రదించాలన్నారు.

మాట్లాతున్న శ్రీకూర్మనాథం

విజ్ఞాన్‌లో ప్రతిభా పురస్కార్ స్కాలర్‌షిప్స్

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్స్ జూనియర్ కళాశాల, గుంటూరు పట్టణంలోని పెద్ద పలకలూరులోని విజ్ఞాన్ మహిళా జూనియర్ కళాశాలల్లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు 'విజ్ఞాన్ ప్రతిభా పురస్కార్' పేరుతో నిర్వహించే ప్రవేశ పరీక్షలో సత్తాచాటిన విద్యార్థులకు ఇంటర్‌లో స్కాలర్‌షిప్పులు అందజేస్తామని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా 75 శాతం నుంచి 25 శాతం వరకు ఫీజులో రాయితీను అందజేస్తామన్నారు. వచ్చే సోమవారం నుంచి ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రవేశ పరీక్షలను వడ్లమూడి జూనియర్ కాలేజ్, గుంటూరు పట్టణంలోని పెద్ద పలకలూరు నందు గల విజ్ఞాన్ మహిళా జూనియర్ కళాశాలలో కూడా నిర్వహిస్తామన్నారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జే.మోహనరావు మాట్లాడుతూ గత 46 సంవత్సరాలుగా పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ జే.మోహనరావు, వై.వెంకటేశ్వరరావు, కళాశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మీకుమారిని అభిందిస్తున్న పాఠశాల ప్రిన్సిపాల్

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయినికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు రూరల్, లామ్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ తెలుగు ఉపాధ్యాయు రాలు వాయిలపల్లి లక్ష్మీ కుమా రికి ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. లక్ష్మీకుమారి ఉత్తరాంధ్ర జానపద కళాసాహిత్యం అనుశీలన అనే అంశంపై పరిశోధన చేశారు. ధరణి కోటలో ఉన్న రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళాశాల విశ్రాంత రీసెర్చ్ సూపర్ వైజర్ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ ఆమెకు గైడ్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ చుక్కపల్లి రమేష్, డైరెక్టర్లు చుక్కపల్లి రాకేష్, చుక్కపల్లి ప్రియాంక, ప్రిన్సిపాల్ ఉషారాణి లక్ష్మీకుమారిని అభినందించారు.

నటి కె.విజయలక్ష్మికి పురస్కారం

వరగానిలో ముగిసిన నాటిక పోటీలు - ఉత్తమ ప్రదర్శనగా కొత్త పరిమళం

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

నాటక రంగంలో మహానటి కె.విజయలక్ష్మిని సత్కరిస్తున్న మండలి బుద్ధ ప్రసాద్ తదితరులు

స్వాతంత్ర్య ఉద్యమాలలో ప్రజలను చైతన్య పరచడంలో నాటక రంగం ఊపిరిలూ దిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మండలంలోని వరగాని లో మూడు రోజుల నుండి జరుగుతున్న లావు వెంకటేశ్వర్లు కల్లూరి నాగేశ్వరావు కళాపరిషత్ నాటిక పోటీలు గురువారం అర్ధరాత్రితో ముగిసాయి. ఈ సందర్భంగా నూతలపాటి సాంబయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రముఖ రంగస్థలం నటి, ఎన్టీఆర్ అవార్డు గ్రహీత శ్రీమతి కె విజయలక్ష్మి కి కీర్తిశేషులు పోపూరి విజయలక్ష్మి మహిళా చైతన్య అవార్డును పరిషత్ నిర్వహకులు మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా అందించి, ఘనంగా సత్కరించారు. మొదటి నాటిక గమ్యస్థానాల వైపు, రెండవ నాటిక అస్తికలు, మూడవ నాటిక ప్రక్షాళన ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏపీ నాటక పరిషత్ సమైక్య అధ్యక్షులు బుద్దాల వెంకట రామారావు, కార్యదర్శి జవ్వాది దాశరధి, శ్రీనివాసరావు, కోశాధికారి ఆకుల సాంబశివరావు, నటులు నాయుడు గోపి,సర్పంచ్ బొడ్డు మేరిమ్మ, కళా పరిషత్ సభ్యులు ముద్దన రాఘవయ్య పాల్గొన్నారు.

వరగానిలో మూడ్రోజులపాటు నిర్వహించిన నాటికల పోటీలు అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రేక్షకులను అలరించాయి. ఉత్తమ ప్రదర్శనగా శర్వాణి గిరిజన సాంస్కృతిక సేవా కేంద్రం గోరువంక వారి కొత్త పరిమళం నాటికను ప్రకటించారు. ద్వితీయ ప్రదర్శనగా శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు వారి గమ్యస్థానాలు, తృతీయ ప్రదర్శనగా అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి వెండి అంచులు నాటిక ఎంపికైనట్లు ప్రకటించారు. జ్యూరీ ప్రదర్శనగా అమృతలహరి థియేటర్ ఆర్ట్స్ గుంటూరు వారి నాన్న నేను వచ్చేస్తా నాటికి ఎంపికైనది. పలువురు ఉత్తమ నటులుగా ఎంపికయ్యారు. న్యాయ నిర్ణేతలుగా గుంటూరు నుండి నుసుము నాగభూషణం, పొన్నూరు నుండి సూరినేని ఆంజనేయులు, పాలకొల్లు నుండి మానాపురం సత్యన్నారాయణ వ్యవహరించారు.